టెట్ – I

# స్మృతి – విస్మృతి

1. ''గతంలో నేర్చుకున్న దాన్ని పునఃస్మరణ చేసుకొనే సామర్థ్యాన్ని కోల్పోవటమే'' విస్మృతి అన్నది.
ఎ) నార్మన్ .ఎన్. మన్ బి) భాటియా సి) ఎబ్బింగ్ . హౌస్ డి) ఎవరూ కారు

2. టాచిస్టోస్కోప్ అనేది
ఎ) ప్రయోగశాలలో నిరక్ష్యరాస్యుల జ్ఞాపకశక్తిని కొలిచే పరికరం
బి) ప్రయోగశాలలో అక్షరాల స్మృతి విస్మృతిని కొలిచే పరికరం
సి) అభిరుచి శోధికలలో ముఖ్యమైనది
డి) మూర్తిమత్వాన్ని నిర్ధారించే మాపని

3. జంతువులలో, నిరక్షరాస్యులలో ధారణను కనుక్కోవడానికి ఉపయోగించే పద్ధతి
ఎ) అశాబ్దిక పునఃస్మరణ బి) శాబ్దిక పునఃస్మరణ
సి) శ్రేణిక పునఃస్మరణ డి) అన్ని

4. పొదుపు గణన సూత్రం
ఎ) పునరభ్యసన ప్రయత్నాలు – అసలు ప్రయత్నాలు/మొత్తం × 100
బి) పునరభ్యసన ప్రయత్నాలు – అసలు ప్రయత్నాలు/100 × మొత్తం
సి) అసలు ప్రయత్నాలు – పునరభ్యసన ప్రయత్నాలు/అసలు ప్రయత్నాలు × 100
డి) ఏదీకాదు

5. విలంచిత ప్రతిచర్య పరీక్షించడానికి ఉపయోగపడే పరికరం
ఎ) బార్ట్‌లెట్ విలంబిత పరికరం బి) హంటర్ విలంబిత పరికరం
సి) టాచిటో స్కోప్ డి) ఏదీకాదు

6. డెజావు అనగా
ఎ) పూర్వ జన్మలోని విషయాలు గుర్తుకు రావడం
బి) జరగబోయే విషయాలు ముందుగానే కలలోకి రావడం సి) మానసిక వ్యాధి
డి) ప్రస్తుతం చూస్తున్నది ఇంతకుముందే చూసినట్లు అనిపించడం

7. విస్మృతి విషయంలో మనిషి మెదడును దీనితో పోల్చవచ్చు
ఎ) రేడియో బి) టీ.వి సి) టేప్‌రికార్డర్ డి) కెమేరా

8. చిన్ననాటి స్నేహితున్ని చూడగానే బాల్యంలోని సంఘటనలు గుర్తుకు రావడం
ఎ) తక్షణ స్మృతి బి) యాదృచ్ఛిక సి) నిష్క్రియాత్మక స్మృతి డి) రెడిస్ట్రిగేటివ్ స్మృతి

9. ఒక విద్యార్థి 40 సార్లు ప్రయత్నించి నేర్చుకున్న విషయాన్ని తర్వాత కొంతకాలానికి 30యత్నాలలోనే నేర్చుకుంటే అతని పొదుపు గణన

ఎ) 25% బి) 50% సి) 75% డి) 60%

10. బాగా తెలిసిన విషయం గుర్తుకు వచ్చినట్లనిపిస్తూ రాకపోవడాన్ని ఏమంటారు

ఎ) POT బి) TOT సి) TAT డి) TPT

11. కింది వాటిలో సరైనది

ఎ) విస్మృతి తక్కువ స్థాయి నుంచి క్రమంగా హెచ్చుస్థాయికి పెరగడం

బి) ఒక రోజులో 66% విస్మృతి కలుగును

సి) విస్మృతి తొలుత ఎక్కువగా ఉండి రానురాను తగ్గును

డి) ఏదీకాదు

12. ఒక రంగంలో నేర్చుకున్న విషయం వేరొక రంగంలో తేలికగా నేర్చుకొనేందుకు ఉపయోగపడితే, అది ఏ రకమైన అభ్యసనా బదలాయింపు

ఎ) ప్రతికూల బదలాయింపు బి) శూన్య బదలాయింపు

సి) అనుకూల బదలాయింపు డి) ఏకపార్శ్వ బదలాయింపు

13. ఒక స్థితిలో జరిగిన అభ్యసనం పూర్తిగా కాని, పాక్షికంగా గాని ఇతర పరిస్థితులకు అనుప్రయుక్తం కావడాన్ని ''అభ్యసన బదలాయింపు'' అంటారు అని అన్నది

ఎ) ఇ.ఎల్.థారన్‌డైక్ బి) గారెట్ సి) బి.ఎఫ్. స్కిన్నర్ డి) పావ్‌లోవ్

14. ఒక కృత్యంలోని నైపుణ్యాలు మరో కృత్య అభ్యసనకు అవరోధమైతే

ఎ) అనుకూల బదలాయింపు బి) ప్రతికూల బదలాయింపు

సి) శూన్య బదలాయింపు డి) ఏకపార్శ్వ బదలాయింపు

15. ఒక కృత్యంలోని నైపుణ్యం మరొక కృత్యం అభ్యసనంను సులభపరచటంగాని, ఆటంక పరచటం గాని చేయకపోతే అది

ఎ) అనుకూల బదలాయింపు బి) ప్రతికూల బదలాయింపు

సి) శూన్య బదలాయింపు డి) ఏకపార్శ్వ బదలాయింపు

16. శరీరంలో ఒకవైపు పొందిన నైపుణ్యం అదే వైపు వేరొకచోట ఉపయోగపడటం ఏ బదలాయింపు

ఎ) అనుకూల బి) ప్రతికూల సి) ఏకపార్శ్వ డి) ద్విపార్శ్వ

17. స్మృతి పై పరిశోధనలు చేసిన వారు

ఎ) ఎబ్బింగ్ హాస్ బి) థారన్ డైక్ సి) జె.విలియమ్స్ డి) అందరూ

18. స్మృతికారకాలు?

ఎ) పునఃస్మరణ బి) ధారణ సి) గుర్తింపు డి) అన్నీ

19. పునఃస్మరణకు సన్నిహితత్వం

ఎ) అవసరం బి) అనవసరం సి) సందర్భాన్ని బట్టి మారును డి) ఏదికాదు

20. ''బడి అనగానే ఉపాధ్యాయులు, తరగతి గది, తోటి విధ్యార్థులు జ్ఞప్తికి రావడం'' ఇది ఏ రకమైన స్మృతి?

ఎ) సంసర్గ స్మృతి బి) నిష్క్రియాత్మక స్మృతి

సి) క్రియాత్మక స్మృతి డి) మానసిక స్మృతి

21. ఎర్ర గులాబిని చూస్తే నెహ్రూ గుర్తుకు రావడం?

ఎ) మానసిక స్మృతి బి) సూక్ష్మీకృత సంకేతాల స్మృతి సి) యాంత్రిక స్మృతి డి) ఏదికాదు

22. సిగార్‌ను చూస్తే చర్చిల్ గుర్తుకు రావడం

ఎ) సూక్ష్మీకృత సంకేతాల స్మృతి బి) యాదృచ్ఛిక స్మృతి

సి) శాశ్వత స్మృతి డి) యాంత్రిక స్మృతి

23. వ్యక్తి విరామ సమయంలో హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు గత స్మృతులు ఎలాంటి ప్రయత్నం చేయకనే మనస్సుకు వస్తాయి ఇది?

ఎ) స్వచ్ఛంద పునఃస్మరణ బి) ప్రయత్న పూర్వక పునఃస్మరణ

సి) అప్రయోజక పునఃస్మరణ డి) ఏదికాదు

24. స్మృతి చిహ్నాలు తయారగుటకు – సూత్రం ముఖ్యం

ఎ) సంపర్క సూత్రం బి) పోలిక సూత్రం సి) వ్యత్యాస నియమం డి) సంవర్గ సూత్రం

25. అభ్యసనలో పొదుపునకు ఈ పద్ధతి తోడ్పడుతోంది?

ఎ) పునఃస్మరణ బి) గుర్తింపు పద్ధతి సి) పునరభ్యసన పద్ధతి డి) అన్నీ

26. కొత్తగా అభ్యసించిన విషయాలు గతంలో అభ్యసించిన వాటిని అడ్డుకున్న అది?

ఎ) పురోగమన అవరోధం బి) తిరోగమన అవరోధం

సి) పురోగమ తిరోగమ అవరోధం డి) తిరోగమ పురోగమ అవరోధం

27. ''సమస్య పరిష్కారానికి వ్యక్తిలో అంతర్గతంగా జరిగే మానసిక ప్రవర్తనే'' ఆలోచన అన్నది?

ఎ) మొహిసిన్ బి) రాస్ సి) ఉడ్‌వర్త్ డి) వాట్సన్

28. స్మృతి వెనువెంటనే ఉండేది?

ఎ) ధారణ బి) పునఃస్మరణ సి) విస్మృతి డి) గుర్తింపు

29. ఎకో బాబల్ స్టేజ్ అనగా?

ఎ) అర్థవంతమైన మాటల స్థాయి

బి) ఇంగితాల స్థాయి

సి) అర్థరహితమైన ముద్దు మాటల స్థాయి (తడబడు మాటల స్థాయి)

డి) అర్థవంతమైన మాటల స్థాయి

30. ఎబ్బింగ్ హౌస్ రాసిన గ్రంథం

ఎ) ఆన్ లెర్నింగ్ బి) ఆన్ ఫర్‌గెట్టింగ్ సి) ఆన్ మెమరీ డి) అన్ని

**జవాబులు**

1) ఎ 2) బి 3) ఎ 4) సి 5) బి 6) డి 7) సి 8) సి 9) ఎ 10) బి11) బి12) సి13) బి14) బి 15) సి16) సి17) ఎ18) డి19) బి20) ఎ21) బి22) ఎ23) ఎ24) డి25) సి26)ఎ 27) ఎ28) సి 29) సి 30) సి

SAKSHI

SAKSHI

SAKSHI

SAKSHI

SAKSHI

SAKSHI

SAKSHI